01ATP21F_01ATP21F.qxd 21-05-2024 PM 10:39 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 22 మే 2024 పేజీలు : 04

# దుర్గంలో ఎన్ఐఏ సోదాలు

**ఉలిక్కి పడ్డ ప్రజలు... ఇద్దరు అనుమానితులను బెంగళూరుకు తరలింపు.**

**రాయదుర్గం, మే 21 ప్రభాతవార్త:** రాయదుర్గం పట్టణంలో మంగళవారం ఎన్ఐఏ సోదాలు నిర్వహణతో పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ అబ్దుల్ కుమారుడు సొయల్(33), మతిన్(29)లను మంగళవారం తెల్లవారుజామున దాదాపు 15మంది ఎన్ఐఏ అధికారులు స్థానిక పోలీస్ అధికారుల సహాయంతో నాలుగ బావి వీధిలో ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు అబ్దుల్ ఇంటిని సోదాలు చేసి ల్యాప్‌ట్యాప్, సెల్‌పోన్లు స్వాదీనం చేసుకొని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ దాదాపు నాలుగు గంటల విచారణ అనంతరం బెంగళూరుకు తరలించినట్లు తెలుస్తోంది. సొయల్ గత మూడు సంవత్సరాల నుండి బెంగళూరులో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూఉండేవాడు. అక్కడ కొంతమంది యువకులతో పరిచయాలు ఏర్పడినట్లు ఆ నేపథ్యంలోనే ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయన్న స్పష్టమైన ఆధారాలు ఉండటంతో రాయదుర్గంలో సోదాలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రాయదుర్గం పోలీస్‌స్టేషన్లో విచారణ అనంతరం లోతైన విచారణ కోసం బెంగళూరుకు తీసుకెళ్లారు. ఈ వివరాలు ఏవీ ఎన్ఐఏ అధికారులు బయటికి వెల్లడించలేదు. బెంగళూరులోకి రామేశ్వరం కేప్‌లో జరిగిన బాంబ్‌బ్లాస్టింగ్ కేసు విచారణ జరుగుతుండటంతో ఈ కేసు విచారణలో భాగంగా సొయల్‌ను ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయా లేదా అన్న విషయాలు విచారణలో తేలాల్సి ఉంది. ఏదిఏమైనా ప్రశాంతంగా ఉన్న రాయదుర్గంలో ఎన్ఐఏ సోదాలు నిర్వహిస్తుండటంతో ఒక్కసారిగా దుర్గం ప్రజలు ఉలిక్కిపడ్డారు.



అబ్దుల్ ఇంటి వద్ద ఎన్ఐఏ అధికారులు

# పాత గుంతలకు కొత్త బిల్లులు..!

**- ధర్మవరం మండలంలో ఉపాధి సిబ్బంది లీలలు..!**

**- యంత్రాలతో ఉపాధి పనులు.. తూతూ మంత్రంగా ఉపాధి పనులు.. !**



జెసిబి వాహనంతో తవ్విన పారం ఫండ్ గుంత

**ధర్మవరం, మే 21 ప్రభాతవార్త** కరువు ప్రాంతంలో కూలీలకు, రైతులకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల డబ్బులు వెచ్చించి ఉపాధి పనులు నిర్వహిస్తుంటే కొంత మ ంది ఉపాధి సిబ్బంది తమకరువు తీర్చుకోవడానికే ఈ ఉపాధి పనులు అన్నట్టుగా దొరికిన కాడికి దోచుకు తినడమే తమ ఉపాధిగా మార్చుకున్నారు. ముఖ్యంగా మొన్నటి వరకు స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రమేయంతో ఉపాధి పనులు సక్రమంగా జరిగినప్పటికీ అన్ని పార్టీల నాయకులు ఎన్నికల హడావిడిలో మునిగిపోగా ఇదే అదునుగా భావించిన కొందరు ఉపాధి సిబ్బంది తమ కరువును తీర్చుకోవడానికి విచ్చల విడిగా అందిన కాడికి ఉపాధి పనులు నిర్వహించుకున్నప్పటికీ పాత గుంతలకి కొత్త బిల్లులు చేసుకునే విధంగా పై స్థాయి ఉపాధి సిబ్బందితో మాట్లాడుకుని ఉపాధి బిల్లులు తమ ఖాతాల్లో జమ చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో అడిగే వారు లేరని గతంలో బిల్లు అయినా, ఫారం పాండ్ గుంతలకు పైపైన మెరుగులు దిద్ది బిల్లు మంజూరుకు ప్రయత్నాలు ప్రారంభించారు కొంత మంది ఉ పాధి సిబ్బంది. ధర్మవరం మండలంలో దాదాపు చాలా పంచాయితీలలో కూలీలతో డబ్బులు కూడా వసూలు చేస్తున్నట్లు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఆరోపణలు కూడా ఉన్నాయి. వీరికి మద్దతుగా ధర్మవరం మండల స్థాయి తమ ఉపాధి సిబ్బందితో చేతులు కలిపి అక్రమంగా గతంలో నిర్వహించిన ఉపాధి పనులను ఇప్పుడు చేసినట్టుగా బిల్లులు చేయించేందుకు ముమ్మరప్రయత్నాలు ప్రారంభించారు కొందరు ఉపాధి సిబ్బంది. ఉపాధి పనుల మండల అధికారి సహకారంతోనే ఇలాటి పనులకు ప్రయత్నాలు కొందరు ఉపాధి సిబ్బంది మీడియా ప్రతినిధులతో వ్యక్తం చేశారు. అధికారులకు అందరికీ ఈ విషయాలు అన్ని తెలిసే జరుగుతున్నాయని వారు అన్నారు. ధర్మవరం మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో బిల్లులు చేయించడానికి మండల స్థాయి అధికారితో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాతనే పూనుకున్నామని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు మీడియా ప్రతినిధులతో అన్నారు. మండల వ్యాప్తంగా ఇలాగే ఉపాధి బిల్లులు అధికంగా కాజేశారని ఆరోపణలు కూడా ఉనా ్నయి. సామాజిక తనిఖీలు నిర్వహించిన చేయి తడిపితే పని అయిపోతుందని కొందరు ఉపాధి సిబ్బంది వ్యంగ్యంగా మాట్లాడటం హాస్యాస్పదంగా మారింది. ఇంత జరుగుతున్నా అధి కారులు విచారణ జరిపించి ఉపక్రమించకపోవడం చూస్తుంటే కూలీలకు ఉపాధిగా మారాల్సిన ఉపాధి పనులు, వాటి బిల్లులు కొందరు సిబ్బందికి ఉపాధిగా మారిపోయాయని మండల ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.



పైపై మెరుగులు దిద్ది బిల్లు పెట్టిన గుంత

# శాంతి భద్రతలంటూ ఘోష.. ఏదీ దానిపై ధ్యాస..!

**❖ నిర్లిప్తత, నిర్లక్ష్యంతో అభాసుపాలు ❖ తాడిపత్రి ఘటనలో తేటతెల్లం..!**

**❖ ఈసీ, పోలీసుల తీరుపై వెల్లువెత్తిన విమర్శలు**



అల్లరిమూకలు ముందుకు పోతుంటే చోద్యం చూస్తున్న పోలీసు బలగాలు



అల్లరిమూకల దాడి నుంచి రక్షణ ఫలకాలు అడ్డుపెట్టుకుంటున్న పోలీసులు



పట్టణ పోలీసుస్టేషన్ పక్కనే దాడులకు సిద్ధమవుతున్నా కట్టడి చేయలేకపోయినా పోలీసులు



అల్లరిమూకల దాడికి పరుగెడుతున్న పోలీసులు

తాడిపత్రి, మే 21, ప్రభాతవార్త ఎన్నికల వేళ పటిష్ట భద్రత కల్పిస్తామని, శాంతిభద్రతలను పరిరక్షిస్తామని వందలాది మంది కేంద్ర బలగాలతో గ్రామాల నుంచి పట్టణాల వరకు కవాతులు నిర్వహించే పోలీసు అధికారుల్లో దానిపై ధ్యాస కొరవడిందని తాడిపత్రి ఘటన రుజువు చేసింది. కొందరు పోలీసు అధికారులు ఏదో ఒక పార్టీ నాయకునితో అంటకాగుతుండటం, వారి పాటకు, మాటకు వంతపాడుతుండటంతో పోలీసు ప్రతిష్ట మరింతగా దిగజారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది పోలీసు అధికారుల తీరుతోనే తాడిపత్రిలో హింసాకాండ చెలరేగిందనడానికి బలమైన ఆధారాలు ప్రజల కళ్లకు కట్టడం విశేషం. నిఘాను గాలికి వదిలేసి ప్రేక్షక పాత్ర వహించడం వల్లనే వందలాది మంది అల్లరిమూకలు ప్రోగై దాడులకు తెగబడ్డారని పోలీసులపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

### ఉదాసీనం..ఉద్రిక్తం..!

తాడిపత్రిలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గాల మధ్య ఎన్నికల హింస చెలరేగి దాడులకు పాల్పడుతున్నా పోలీసు అధికారులు ఉదాసీనంగా, పక్షపాతంగా వ్యవహరించడం వివాదాస్పదంగా మారింది. భాజపా, తెదేపా నాయకుల ఫిర్యాదు మేరకు ఈసీ ఎస్పీని మార్చడం, ఎన్నికల మరుసటి రోజు జరిగిన గొడవలకు, పోలీసులకు లింకు ఉందా అంటే ఉంది అనడానికి తగిన ఆధారాలు ప్రజల కళ్లకు కడుతున్నాయి. పోలింగ్ రోజు ఓ మాజీ ఎమ్మెల్యే, ఓ ఎమ్మెల్సీ వాహనాలకు తమ అనుమతులు లేవంటూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఓ పోలీసు ఉన్నతాధికారికి సూచించినా వారు యథేశ్చగా పోలింగ్ కేంద్రాల వద్ద తిరగడాన్ని ఆ అధికారి అడ్డుకోకపోవడంతోనే గొడవ మొదలైందనే వాదనలు వినిపిస్తున్నాయి. పోలింగ్ రోజు ఓంశాంతినగర్‌లో ఎమ్మెల్యే మీద జరిగిన దాడి, పాతకోటలో తాజా, మాజీ ఎమ్మెల్యేలు ఎదురపడటంతో చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఇరు వర్గాల కదలికలపై నిఘా ఉంచాల్సిన పోలీసు అధికారులు నిర్లిప్తత వహించడం కూడా విమర్శలకు దారి తీసింది. రాగితోట పాలెంలో వైసీపీ ఏజెంట్‌పై దాడి జరిగిన వెంటనే అప్రమత్తమైనా, ఈ దాడికి కారణమైన ప్రదేశానికి ఎమ్మెల్యే వెళుతున్న విషయాన్ని గ్రహించి పోలీసులు అడ్డుకున్నా ఓ పెద్ద దుర్ఘటనను అడ్డుకోగలిగేవారు. వైకాపా ఏజెంట్‌పై దాడికి పాల్పడిన తెదేపా నాయకుని అనుచరులు, మాజీ ఎమ్మెల్యే అనుచరులు, మరో తెదేపా నాయకుని వద్ద ఉన్న వందలాది మంది అనుచరులు ఒకేచోటకు చేరుతున్నా, సదరు చోటు పట్టణ పోలీసుస్టేషన్ పక్కనే ఉన్నా, ఆ చోట నుంచి కళాశాల మైదానం వరకు వారు తరలి రావడానికి పట్టే సమయాన్ని అంచనా వేసి అడ్డుకట్ట వేయలేకపోవడం పోలీసుల వైఫల్యానికి తార్కాణాలుగా పలువురు భావిస్తున్నారు. కళాశాల మైదానం చేరుకున్న తరువాత అల్లరిమూకలు రాళ్లదాడికి పాల్పడటం, ట్రాక్టర్లలో రాళ్లను తెచ్చి పోలీసుల కళ్లెదుటే డంపు చేస్తున్నా ప్రేక్షక పాత్ర వహించడం, ఎమ్మెల్యే ఇంటి ఎదురుగా ఉన్న కళాశాల భవనాన్ని ఎక్కడానికి ప్రయత్నిస్తున్న వైకాపా కార్యకర్తలను పోలీసులు తరిమికొట్టడం, అనంతరం తెదేపా కార్యకర్తలు పోలీసులను రాళ్లతో తరిమి, తాళాలు పగలగొట్టి అదే కళాశాల భవనంపైకి ఎక్కి ఎమ్మెల్యే ఇంటి మీదికి, పక్కనే నిలిపి ఉన్న వాహనాల మీదికి రాళ్ల వర్షం కురిపించడం చూసి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎదురు తిరగడం కనిపించింది, తమనే లాఠీలతో బాదడం చూస్తే పోలీసులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో తెలిసిపోయిందనే ఆరోపణలు వైకాపా శ్రేణుల నుంచి వ్యక్తమయ్యాయి. అల్లరి ముగిసే సమయంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థులను తమ రక్షణతో సాగనంపడం, అల్లరి మూకలు నింపాదిగా సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోతున్నా అదుపులోకి తీసుకోకపోవడం పోలీసుల వింతవైఖరికి నిదర్శనంగా మారింది. ఈ గంట గంటన్నరలో పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఉద్దేశపూర్వకంగానే గొడవలు జరిగాయని, గొడవలను నివారించడంలో పోలీసు అధికారులు కావాలనే విఫలమయ్యారని సామాన్యులకు కూడా అర్థమైంది. నిఘా గాలికి వదిలేసి పోలీసు అధికారులు ప్రేక్షకపాత్ర వహించారని ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా తేల్చిందని తెలుస్తోంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలోనూ, రాళ్లదాడికి పాల్పడుతున్న అల్లరిమూకలను చెదరగొట్టడంలోనూ, నిందితులను అదుపులోకి తీసుకోవడంలోనూ పోలీసు ఉదాసీనంగా వ్యవహరించడంతోనే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని సిట్ అధికారులు నివేదించినట్లు తెలుస్తోంది.

### సిట్ ప్రవేశంతో నిందితుల జాబితాకు రూపం

సిట్ అధికారులు దర్యాప్తుతోనే నిందితుల జాబితాకు తుదిరూపం వచ్చింది. ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలకు సంబంధించి మొత్తం 7 కేసులు నమోదు చేయగా 728 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో 396 మందిని గుర్తించినట్లు, గుర్తించిన వారిలో 91 మందిని అరెస్టు చేసినట్లు, ముగ్గురికి సెక్షన్-41 నోటీసులు అందజేసినట్లు, మరో 18 మంది అదుపులో ఉన్నట్లు, ఇంకా 332 మందిని గుర్తించాల్సి ఉన్నట్లు సమాచారం. ప్రత్యేక దర్యాప్తు బృందం రెండు రోజుల పాటు తాడిపత్రిలో పర్యటించిన తర్వాత మరోసారి సిట్ అధికారులు శ్రీనివాసులు, నాగభూషణం, శ్రీనివాస్ తదితరులు మంగళవారం తాడిపత్రిలోని పోలీసు స్టేషన్లను సందర్శించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# 48 గంటల్లోగా ఫిర్యాదులను పరిష్కరించాలి

**- సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం జిల్లాకు ముగ్గురు పరిశీలకులు నియామకం**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 21 ప్రభాతవార్త** సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా పోలింగ్ రోజు, తరువాత వచ్చిన ఫిర్యాదులను 48 గంటల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఫిర్యాదులు, కౌంటింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో వచ్చిన ఫిర్యాదులను రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసుకుని సరైన ఎండార్స్‌మెంట్ ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పోలింగ్ రోజు, తరువాత చాలా ఫిర్యాదులు వచ్చాయని, వెంటనే వాటికి పరిష్కారం ఇవ్వాలన్నారు. ఇందులో పోలీసుశాఖకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటి పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఒక టీం పెట్టాలన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదుకు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని, పోలింగ్ స్టేషన్ల వారీగా ఫిర్యాదులను పరిష్కరించి వాటిని క్లోస్ చేయాలన్నారు.

**కౌంటింగ్ కోసం ముగ్గురు పరిశీలకులు నియామకం :** సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమీషన్ జిల్లాకు ముగ్గురు పరిశీలకులను నియామకం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంత పురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా మనీష్‌సింగ్, ఉరవకొండ, కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులుగా సి.అజయ్‌నాథ్ ఝు, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి అజయ్‌కుమార్‌ను కౌంటింగ్ అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నేరప్రవృత్తి కలిగిన 8 మంది గూండాలు, మట్కా, జూదం ఆడే వారిని బహిష్కరించడం జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గంలో ఇబ్బందులు పెట్టే వారిని గుర్తించి వారి కోసం షాడో పార్టీ పెట్టాలన్నారు. ఎగ్జిట్ పోల్స్ విడుదలైన తరువాత, కౌంటింగ్ ప్రక్రియ తరువాత గొడవలు జరిగే అవకాశం వుందని లా అండ్ ఆర్డర్ సమస్య చాలా సున్నితమైందన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎక్కడా గొడవలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో బైండోవర్ చేసిన వారి జాబితా చూసుకుని ప్రస్తుత ఎన్నికల్లో జాబితాన్ని పోల్చి చూసి ఎవరైనా మిస్ అయి వుంటే వారిని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో పోలీసులు గట్టిగా కేసులు నమోదు చేయడం జరిగిందని, ఎన్నికల రోజు తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించరన్నది తప్పు చేసిన వారిందరికి తెలియాలన్నారు. సెక్షన్ 133(1)(సి) కింద రాళ్లు, కర్రలు, రాడ్స్ ఇతర వస్తువులు చట్టపరమైన నిర్మాణ పనులకు మాత్రమే ఉపయోగించాలని, ఇది గనులు, భవన యజమానులకు వ్యక్తిగతమైన బాధ్యతని వాటిని ఇతరులు ఎవరూ వాడకుండా వుండాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, అధికారులంతా విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు రోజుకు రెండుమార్లు జెఎన్‌టియులో స్ట్రాంగ్ రూములను పరిశీలించి రిపోర్టులను అందించాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద 4 దిక్కులు కనిపించే విధంగా సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పి విజయభాస్కర్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్‌రెడ్డి, జి.వెంకటేష్, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఒ రమేష్‌రెడ్డి, ఈఆర్ఒ శిరీష, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, నోడల్ అధికారులు ఉమామహేశ్వరమ్మ, వీరరాజు, భాస్కర్, నాగయ్య, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిళ క్షేత్రంలో వైభవంగా 'ధ్వజారోహణం'

**- లక్ష్మినరసింహస్వామి, ఉద్భవలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు - రాత్రి భక్తిశ్రద్ధలతో కొనసాగిన లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం**



ధ్వజారోహణ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ధ్వజారోహన కార్యక్రమంలో పాల్గొన్న ఈఓ కె.విజయ్‌కుమార్, అర్చకులు,

**ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శుద్ధ త్రయోదశి మంగళవారం ఆలయంలో 'ధ్వజారోహణ' కార్య క్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ప్రధాన ఆలయం ముందుగల ధ్వజస్తం భానికి సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజ లు నిర్వహించి ధ్వజారోహణం గావించారు. అనంతరం లక్ష్మినరసిం హస్వా మివారి మూలవిరాట్‌కు, కొండ క్రింద వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు మహాభిషే కం, అలంకరణ జరు గగా బలిహ రణ, మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వ హణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ఎ.ఎన్.ద్వారకా నాథా చార్యులు, యం.బాలాజీచార్, గుండుస్వామి, వాసు స్వామి, సత్యనారాయ ణస్వామి పెద్దముష్టూరుకు చెందిన ఉత్స వ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

**ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకడమే ధ్వజారోహణం :** నారసింహుని ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని చెబుతారు. ప్రతి దేశానికి ఒక జెండా ఎలా వుంటుందో అదే తరహాలో స్వామి వారికి ఒక పతాకం ఉందని దాన్ని గరుడ ధ్వజం అంటారు. గరుడుకి ఒక విశిష్టమైన శక్తి ఉందని అన్ని లోకాలకు తిరిగి శ్రీవారి బ్రహ్మో త్సవాలు జరుగు తున్నాయని చెబుతాడని అందుకు గరుడు స్వామి వారి ఆదేశాల మేరకు అష్ట దిక్పాలకులు, ముక్కోటి దేవతలను ఆహ్వానించగా వారు ఉత్సవాలకు తరలి వస్తారు. ధ్వజారోహణ ప్రసాదం తింటే పిల్లలులేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో దేవాలయంకు వచ్చేవారం దరూ సమానమేనని ఎవ్వరికీ పూర్ణకుంభ స్వాగతం ఉండదు.

**నేత్రపర్వంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం :** ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళవారం రాత్రి లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదేవి, భూదేవి సమేత నృసింహుని ఉత్సవమూర్తులను శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల మధ్య ఉత్సవం నిర్వహించారు. మండలంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని శ్రీవారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు నిర్వహించగా ఆలయ సాంప్రదాయం ప్రకారం మధ్యాన్నం అన్న దాన కార్యక్రమం కొనసాగింది. ఉత్స వ ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి- జిల్లా ఎస్పీ గౌతమి శాలి

**అనంతపురం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి** సమస్యాత్మక గ్రామాలలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. రాప్తాడు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లను ఎస్పీ మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, అక్కడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఇంకా ఎవరైనా బౌండో వర్ చేయాల్సి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. క్రిటికల్ గ్రామాలను తరుచూ



సందర్శించి సమస్యలు ఉత్పన్నం కాకుండా, గ్రామాలలో ప్రశాంతత లోపించకుండా చర్యలు తీసు కోవాలన్నారు. ఫుట్ పెట్రో లింగ్‌లు, గ్రామ సభలు, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లపై దృష్టి సారించా లన్నారు. ఎన్నికల కౌంటింగు, ఆ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. రాప్తాడు, ఇటుకలపల్లి సిఐలు మునిస్వామి, నరేంద్రరెడ్డిలు ఆయా పోలీసుస్టేషన్ల తనిఖీల్లో పాల్గొన్నారు.

# రైతులకు వన్‌బి కష్టాలు

**- మాచేతుల్లో లేదంటున్న రెవెన్యూ అధికారులు**
**- రైతుల కష్టాలు అదికారులకు పట్టవా**
**- వన్‌బి రాకపోవడంతో బ్యాంక్‌లో రెన్యువల్ చేయక వడ్డీభారం**



తహశీల్దార్ కార్యాలయం

**బ్రహ్మసముద్రం మే 21 ప్రభాతవార్త,**
మండంలోని వేపులపర్తి,బ్రహ్మసముద్రం,బొమ్మగానిపల్లి గ్రామాలలో వున్న బ్యాంకుల్లో రైతులు క్రాప్‌లోన్‌లు తీసుకొని సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న వడ్డీరాయితీతో రైతులకు కాస్త ఊరట కలుగుతుంది కాని రైతులు బ్యాంక్‌లకు రినివల్‌కోసం వెళ్తే వారి పొలం వన్‌బి సమూనాతో రారివల్ చేయాలన్న రైతులకు నిరాశే కలుగుతుంది సచివాలయంకువెళ్ళిన వన్‌బి తీసుకొందామని వెళ్ళిన రైతులు వన్‌బి రాకపోవడంతో తహశీద్దార్ కార్యాలయంకు వెళ్ళిన రైతులకు నిరాశే మిగులుతుంది గతంలో వన్‌బి రాకపోతే తహశీల్దార్ రిటక్‌చేసి రైతులకు వన్‌బి వచ్చేలా చేసేవారు ఇప్పటి తహశీల్దార్ దానికి భిన్నంగా భూమి నీకు ఎలావచ్చింది రిజిస్టర్ కార్యలయంలో ఈసి,లేదా రిజిస్టర్ చేసిన డీక్యుమెవట్ తీసుకొనివస్తే వన్‌బి వచ్చేలా చేస్తానని చెప్పడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు.వంశపారంపర్యంగా వస్తున్న భూమికి డాక్యుమెంట్ ఎలా తెస్తామని రైతులు వాపోతున్నారు కోర్టుపెండింగ్,సమస్యల్లో వున్న భూములను మినహాయించి వారసత్వపు భూమికి వన్‌బి వచ్చేలా చేయండి అంటూ తహశీల్దార్‌ను రైతులు కోరినా అంతా ప్రభుత్వం చేతుల్లోవుంది మాచేతుల్లో ఏమిలేదు అంటూ నిర్లక్ష్యంగా రైతులకు సమాదానం చెప్తున్నారని రైతులు వాపోతున్నారు ఏదేమైనా కష్టాల్లోవున్న రైతులకు గడువులోగా రినివల్‌చేయకపోతే వడ్డీ రాయితీ కోల్పోతామని ఇప్పటికైనా అధికారులు ఉన్నతాదికారులు స్పందించి రైతులను అదుకోవాలని అంటున్నారు.రైతులు ఖరీఫ్ విత్తన వేరుశనగ తీసుకోవాలంటే అన్‌లైన్‌లో భూమి వివరాలు రావాలి లేదంటే రైతులకు విత్తన వేరుశన అందకుండా రైతులకు మరింత భారం కల్గుతుందని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి రైతులకు వన్‌బి వచ్చేలా చూస్తారా వేచిచూడాలి.

# అంజన్న హుండి లెక్కింపు



ఆంజినేయస్వామి ఆలయంలో హుండి లెక్కిస్తున్న కమిటి సభ్యులు

**డి.హీరేహాళ్, మే 21 ప్రభాతవార్త:**
డి.హీరేహాళ్ మండల పరిధిలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ మురడి ఆంజినేయస్వామి దేవాలయంలో మంగళవారం దేవాదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి హుండిని లెక్కించారు. ఈ సందర్బంగా ఆలయ ప్రాంగణంలలో ఆలయ కమిటి సభ్యులతో కలిసి స్వామి హుండి తాళాలు తీసి హుండిలో ఉన్న సొమ్మును లెక్కించగా అందులో రూ.16,06,304నగదు ఉన్నట్లు ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. 2023 మార్చి 17వ తేదీ నుండి 2024 మే 21వ తేదీ వరకు స్వామివారి హుండి ఆదాయం 16,06,304వచ్చిందన్నారు. ఈ నగదును ఆలయ అభివృద్దికి ఖర్చు పెడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్దంతి

**కళ్యాణదుర్గం టౌన్, మే 21 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మాజీ ప్రధాన మంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 33వ వర్దంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల ఎర్రిస్వామి, ఫక్రుద్దీన్ సాబ్, పిసిసి సభ్యుడు తిమ్మప్ప, పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు, మైనార్టీ యూత్ అధ్యక్షులు కొలిమి దాదాపీర్, కరెంట్ గోవిందప్ప, కళ్యాణదుర్గం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఉద్దీప్ సింహా, ఈశ్వర్ ప్రసాద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల తీర్థప్రసాదాలు అందజేసిన అమిలినేని అభిమానులు

**కళ్యాణదుర్గం టౌన్, మే 21 ప్రభాతవార్త**




అమిలినేని సురేంద్రబాబును సత్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని శబరిమలై నుంచి వచ్చిన వారు మంగళవారం ప్రజావేదిక వద్ద సురేంద్రబాబు కార్యాలయం వద్ద సురేంద్రబాబుని కలిసి తీర్థప్రసాదాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్వామివారి దర్శనం ఎలా జరిగింది. ప్రయాణం ఎలా సాగిందని, వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మీ ప్రేమాభిమానాలకు తాను కృతజ్ఞనని మీ ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# బార్య పుట్టింటికి వెళ్ళిందని మనస్థాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య



**బ్రహ్మసముద్రం మే 21 ప్రభాతవార్త,**
మండలంలోని నంజాపురం గ్రామానికి మెందిన మిదిద ఒటి చంద్ర(25) ఉరివేసుకొని అత్మహత్య చేసుకొన్నాడు.తాగుడుకు బానిసై రోజు తాగుతున్నాడని భార్య పుట్టింటికి వెళ్ళిది బార్య పుట్టింటికి వెళ్ళడంతో రోజు తాగుతూ తిరుగుతున్న చంద్ర మనస్థాపంచెంది సోమవారం రాత్రి తన ఇంట్లో ప్యాన్‌కు ఉరివేసుకొని అత్మహత్య చేసుకొన్నాడని యస్ఐ పరశురాముడు తెలిపారు.

← మృతి చెందిన వ్యక్తి

# ఘనంగా నరసింహుని జయంతి

**శ్రీ స్వామివారికి సామూహిక తులసి అర్చన**



ఆలయంలో తులసి అర్చన నిర్వహిస్తున్న దృశ్యం

**రాయదుర్గం రూరల్, మే 21 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ నరసింహ జయంతి సందర్భంగా లక్ష తులసి అర్చన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవాద్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామీజీ, ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాబిషేకం, పుష్పాలలంకరణ, ఆకుల పూజ, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం దంపతుల సామూహికంగా లక్ష తులసి అర్చన గావించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బి.తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి నరసింహులు, ఉపకోశాధికారి ఎస్‌ఆర్‌ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్, సభ్యులు గురునాథ్‌రెడ్డి, రామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, తిప్పేస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై శ్రీనివాసుడు

**రాయదుర్గం, మే 21 ప్రభాతవార్త:**



సింహ వాహనోత్సవంపై ఊరేగుతున్న శ్రీనివాసుడు...

పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు శ్రీదేవి భూదేవి సమేతంగా సింహ వాహనంపై దుర్గం ప్రధాన రహదారుల్లో ఊరేగాడు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయాన్నే స్వామి వారికి అర్చకులు సుప్రభాత సేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, పుష్పఅలంకరణ, వస్త్ర అలంకరణ, నైవేద్యం, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు తదితర పూజలు చేపట్టారు. సాయంకాలం 6గంటలకు స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన సింహ వాహనంపై స్వామివారి మూలవిరాట్‌ను ఉంచి ఆలయం నుండి తేరుబజార్ మీదుగా వినాయకసర్కిల్, పాతబస్టాండ్, లక్ష్మిబజార్, ఆర్‌అండ్‌బి అథితిగృహం వరకు స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మరియు కురుబ సంఘం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చోళసముద్రంలో కార్డెన్‌సెర్చ్

**లేపాక్షి, మే 21 ప్రభాతవార్త**



గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని చోళసముద్రం గ్రామంలో హిందూపురం రూరల్ సిఐ ఈరన్న ఆధ్వర్యంలో మంగళవారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలో అనుమానం వున్న ఇళ్లల్లో సోదాలు చేశారు. ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో వుంచుకుని కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ గోపి, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భవతులకు వైద్యపరీక్షలు

**-అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్**



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భవతులు, బాలింతలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 75 మంది గర్భవతులకు డాక్టర్లు వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారం ప్రాధాన్యతను వారికి వివరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానంద్ ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి పిహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**లేపాక్షి, మే 21 ప్రభాతవార్త**



జిల్లా వైద్యాధికారిని సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సత్యసాయి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సి లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా మండలంలోని గర్భవతులకు వైద్యపరీక్షలు పరిశీలించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ గర్భవతులకు అందచేస్తున్న భోజన వసతి పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత లేపాక్షికి విచ్చేసిన సందర్భంగా వైద్య సిబ్బంది డిఎంహెచ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్లు వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటిఎస్ చానల్ ధ్వంషం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**రాయదుర్గం రూరల్, మే 21 ప్రభాతవార్త:**




వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కేటిఎస్ చానల్ ధ్వంషం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలో వేపరాళ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం తహసీల్దార్ చిట్టి బాబును కోరారు. ఈ సందర్భంగా రైతులు ఎం.వన్నూరప్ప, ఎం.వీరేష్, వెంకటేశులు, లింగన్న, సురేష్, నాగరాజు, బి. సురేష్, బి. రామక్రిష్ణ, బి. చెన్నప్ప, కె. నాగభూషణ, యూ.వెంకటేశులు, యూ.ప్రకాష్ తదితరులు వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందిచి మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల నుండి వేపరాళ హగరి నదినందు ఇసుక తవ్వకాలు చేపట్టానారు. ఈ క్రమంలో ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తూ కేటిఎస్ చానల్‌ను ఇష్టానుసారంగా ధ్వంషం చేశారని దీనివల్ల వర్షాకాలంలో వచ్చిన నీరు వృథాగా హగరి నదికి వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ చానల్‌ను మరమ్మతు చేయించాలని, అలాగే అక్రమ ఇసుక తవ్వకాలు అధికంగా జరుగుతున్నాయని వీటిని వెంటనే అరికట్టాలని, ఈ ప్రాంతంలో పాత రీచ్ కాకుండా మరియు కొత్తంగా రీచ్‌ను ఏర్పాటు చేస్తున్నారని దీనివల్ల భూగర్బజలాలు అడుగంటిపోయి రైతుల బోర్లు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కొనసాగిన పోలీసుల విస్తృత తనిఖీలు

**పుట్టపర్తి రూరల్ మే 21 ప్రభాతవార్త**



పోలీస్ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో రెండం రోజు పోలీసుల విస్తృత తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఉదయం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ చేపట్టారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయేంత వరకు నరంతరం ముందస్తుగా జిల్లాలో ఎక్కడ ఎలాంటి ఘర్షణలు అల్లర్లు చోటు చేసుకోకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కదిరి సబ్ డివిజన్లో డిఎస్పి శ్రీలత పర్యవేక్షణలో అర్బనన సిఐ పుల్లయ్య గాండ్లపెంట నవంబులపూల నల్లచెరువు కుంట,ధర్మవరం,సబ్ డివిజన్‌లోని తాడిమర్రి,పుట్టపర్తి సబ్ డివిజన్‌లోని అమడగూరు,పెనుకొండ,సబ్ డివిజన్‌లోని మడకశిర,సర్కిల్ రొద్దం పరిధిలోని గ్రామల్లో ఉదయం సిఐ ఎస్ఐల సిబ్బందితో కలసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు.రౌడీ షీట్స్,ట్రుబుల్ మోంగర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు.పాత నేరస్తుల నివాపాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.శ్రీసత్యసాయి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయలని, ప్రజల అల్లర్లకు గొడవలకు వెళ్లకుండా దూరంగా ఉండాలని.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రయ దృష్టిలో ఉంచుకొని ఎవరు కూడా ఎలాంటి సమస్యలకు వెళ్లకూడదని జిల్లాలో ఎన్నికల నయమావళి నిబంధనలు ప్రకారం 144 సెక్షన్ అమలులో ఉందని.ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామల్లో ప్రశాంత వాతావరణము ఉండే విధంగా భద్రతా పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేకాట,మట్కా,మద్యనికి దూరంగా ఉండాలని మద్యం అమ్మేవారి సమాచారవ ఇవ్వాలని అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కొరారు.ప్రజలంతా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# హత్యకేసులో 6మంది అరెస్టు

**గోరంట్ల మే 21 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి,సిఐ

మద్యం మత్తులో ఒకరినొకరు గొడవపడి ఇంటి వెళ్ళుతున్న వాలంటీర్ అనిల్‌కుమార్ యాదవ్‌ను కొట్టి చంపిన కేసులో కొత్తచెరువు మండలానికి చెందిన 6మంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పెనుకొండ డిఎస్పి బాజిజాన్ సైదా తెలిపారు.ఈ నెల 19వ తేదీన మల్లాపల్లి గ్రామనికి చెందిన వాలంటటీర్ కే అనిల్‌కుమార్ తన స్నేహితులు నరసింహులు మరియు నరేష్ తో కలసి కార్ణాటక రాష్ట్రం బాగేపల్లి తాలుకా పెసలపర్తి గ్రామానికి వెళ్లి అక్కడ మద్యం షాపులో మద్యం కొని సమీపంలో గల చెట్లు క్రింద కూర్చొని మద్యం తాగుతుండగా వీరి సమీపంలో కూర్చున్న కొత్తచెరువుకి చెందిన దూదేకుల సైవుల్ల ముస్టూరి కుమార్,గొల్ల రఘునాథ్ యాదవ్,పల్లపు గణేష్‌కుమార్,చింతకాయల హేమంత్ కుమార్,గొల్ల సాయినాథ్ యాదవ్,వీరు మద్యం సేవిస్తూ గట్టిగా కేకలు వేయడంతో అనిల్‌కుమార్ ఎందుకు కేకలు వేస్తున్నారని వాదించాడు దీంతో అక్కేడే మద్యం మత్తులో వాగ్వాదానికి దిగారు అయితే అక్కడి నుండి వాలంటీర్ అనిల్‌కుమార్ తన ద్విచక్రవ వాహనంలో ఇంటికి వెళ్తవడగా స్విఫ్ట్ డిజైర్ కారులో కొత్తచెరువుకు చెందిన ఆరు మంది గోరంట్ల మండలంలోని కొత్త బయనపల్లి వద్దకు రాగానే కారులతో వారి మోటర్ సైకిల్ ని అడ్డగించి అనిల్ కుమార్ మరియు అతని స్నేహితులతో గొడవ పెట్టుకుని ఒక్కసారిగా అనిల్ కుమార్ పై విచక్షణా రహితంగా దాడి చేసి కింద పడేసి కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిదని అన్నారు.దీంతొ ముద్దాయిలు వారి కారును వదిలేసి పరారయ్యారు.మృతుని తండ్రి నరసింహప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.అయితే మంగళవారం ముద్దాయిలు ఆదే గ్రామానికి చెందిన విఆర్వో ఓటులేసు వద్ద లొంగిపోవడం జరిగిందని విఆర్వో ముద్దాయిలను గోరంట్ల పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందన్నారు.విలేకరుల సమావేశంలో డిఎస్పితో పాటు సిఐ సుబ్బరాయుడు పోలీసు సిబ్బంది వున్నారు.

# మంగళూరు పాఠశాల కాంపౌండ్ గోడకూలి బాలిక మృతి

**మంగళూరు,మే21,ప్రభాతవార్త ప్రతినిధి**
మంగళూరు జిల్లాలో వానలు జోరుగా కురుస్తుండటంతో పలుచోట్ల వరదనీరు ఇళ్లలోనికి పాఠశాలలలోనికి ప్రవహించిఅవాంతరాలు సృష్టిస్తుంది. తాజాగా మంగళూరు నగరంశివారులోని ఒకపబ్లిక్‌స్కూలు వానలకు తడిచి పోయి గోడలు కాంపౌండ్ నానిపోవటంతో మంగళవారం ఉదయం పాఠశాల కాంపౌండ్ గోడ కూలిపోయి ఒక చిన్నారి మృతి చెందింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు అక్కడి స్కూల్లో మూడో తరగతి చదువుతున్న షాజియా అనే బాలిక గోడ కూలటంతో దానికింద పడిపోయి ఊపిరాడక మృతి చెందింది.ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# ఉపాధిహామీ కూలీల కష్టాలు తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత



ఉపాధిహామీ కూలీలతో మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, మే 21 ప్రభాతవార్త**
ఉపాధిహామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటికీ త్వరలో పరిష్కారం చూపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామం నుంచి ఆమె తన పొలానికి వెళ్తున్న సమయంలో దారి మధ్యలో ఉపాధిహామీ కూలీలు పని చేయడాన్ని గమనించారు. వెంటనే అక్కడ ఆపి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కష్టనష్టాలపై చాలా సేపు మాట్లాడారు. అక్కడ కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రతిరోజు తమకు పనులు క ల్పించడం లేదని కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని వారు సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె మాట్లాడుతూ.. మరో 15 రోజుల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఖచ్చితంగా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే కాకుండా కూలీ కూడా గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఆసుపత్రికి నీటి ట్యాంకు వితరణ

**గుత్తి, మే 21 ప్రభాతవార్త**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకును గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కరచౌదరి వితరణ చేశారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో తనవంతు చేయూతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆయనను ఆసుపత్రి సూపరింటెండెంట్ యల్లప్ప, వైద్యులు అభినందించారు.

# టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**రామగిరి, మే 21 ప్రభాతవార్త**
మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామంలో టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభ సైటి ఆధ్వర్యంలో లీగల్ క్యాంపును నిర్వహించారు. ఇందులో మహిళలు, పిల్లలు, వికలాంగులు 50 మంది హాజరు అయ్యారు. మేనరిక వివాహాలు, వికలాంగుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మిళిత ప్రోగ్రామ్ మేనేజర్ జయశ్రీ, నాలుగు మండలాల, టీమ్ సభ్యులు, డైరెక్టర్ భావన్న పాల్గొన్నారు.

# అగస్త్య మహాముని ప్రయాణాన్ని వివరిస్తున్న సంస్కృత శాసనాలు

**- చరిత్రకారుడు మైనాస్వామి**

**పెనుకొండ, మే 21 ప్రభాతవార్త**




శాసనాన్ని చూపుతున్న చరిత్రకారుడు మైనా స్వామి

పెనుకొండలోని అవి ముక్తేశ్వరాలయంలోని సంస్కృత శాసనాలు అగస్త్య మహాముని ఉత్తర భారతావని నుంచి దక్షిణదేశానికి చేసిన ప్రయాణం గురించి వివరిస్తున్నాయని చరిత్రకారుడు మైనాస్వామి వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పురాణ పురుషులు, రుషుల గురించి తెలియ చెప్పే శాసనాలు అత్యంత అరుదుగా ఉంటాయన్నారు. రాజ్యాలు, రాజులు, పరిపాలన, దేవాలయాల నిర్మాణాలు, దానాలు, యుద్దాలు, పన్నులు వంటి విషయాలు శాసనాలు అగుపిస్తాయని వివరించారు. వేదకాలం నాటి అగస్త్యుని గురించి శాసనాల్లో ఉండడం చరిత్ర కారులను ఆశ్చర్య పరిచే అంశమన్నారు. అగస్త్యుడు వింధ్య పర్వత ప్రాంతంలో నివసించడం, అక్కడ నుంచి కాశీ క్షేత్రానికి వెళ్లడం, కాశీ నుంచి బ్రహ్మపురం (నేటి పెనుకొండ), రావడం, ఘనగిరిపైన గల బ్రహ్మసరస్సు పక్కన తపస్సు చేయడం, మహాముని మలి అవతారంలో వామనేంద్రునిగా జన్మించడం, అగస్తుడు వామనేంద్రుడుల స్మృత్యర్థం ఒక శివాలయాన్ని నిర్మించినట్టు, శివారాధకులని శాసనాలు చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**శాసన కాలం :** అగస్త్యుని గురించి తెలుపుతున్న సంస్కృత శాసనాలను శాలివాహన శకవర్షం 1327 పార్థివ నామ సంవత్సరం ఫల్గుణ మాసం ధవళ పక్షం దశమి భాను వారం శాసనాన్ని రాశారని (ఆంగ్ల తేది.. సామాన్య శకం 1405 ఫిబ్రవరి 10 ఆదివారం) సంస్కృత శాసనాలు అవిముక్తేశ్వర సన్నిధి రంగమండపంపై కప్పు స్తంభాలపై చెక్కి ఉండటాన్ని చరిత్రకారుడు చూపించారు. శాసనాలు నంది నాగరి లిపిలో ఉన్నాయని, అక్షరాలు ఎంతో అందంగా, పొందికగా ఉన్నాయని మైనా స్వామి తెలిపారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి రెండో హరిహర రాయల కొడుకైన మొదటి విరూపాక్ష రాయల (1404-1405 సెప్టెంబర్) కాలంలో అవిముక్తేశ్వర గుడిని పునర్ నిర్మించారని ఆయన విశ్లేషించారు.

# పరీక్షలు ఫెయిల్ అయినందుకు మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

**పుట్టపర్తి రూరల్ మే 21 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న గౌతం (ఫైల్ ఫోటో)

బిటెక్ పరీక్షలలో ఫెయిల్ అయినందుకు మనస్థాపంచెంది విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విద్యార్థి బంధువులు తెలిపిన వివరాల మేరకు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లికి చెందిన ఆనంద్ కుమారుడు గౌతమ్ (22) అనంతపురంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్నాడు.చివరి సంవత్సరం పరీక్షలలో ఏడు సబ్జెక్టులు ఫెయిల్ అయ్యాడు సప్లమెంటరీ పరీక్షలు రాసినప్పటికి పాస్ కాకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.దీంతో మంగళవారం ఎనుములపలిల్లలో విషాదం చోటుచేసుకుంది.ఇద్దరు ఆడ పిల్లల నడుమ పుట్టిన కొడుకు మృతి చెందడంతో తలిదండ్రులు భాద వర్ణనాతీతంగా మారింది సమాచారం తెలుసుకున్న పట్టణ సిఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో శవాన్ని పోస్టువార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమాదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

- సిఐ సుబ్రమణ్యం



గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ

**పుట్లూరు, మే 21 ప్రభాతవార్త**

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని, చిన్నపాటి విషయాలకు ఎవరూ గొడవలకు పాల్పడరాదని సిఐ సుబ్రమణ్యం హెచ్చరించారు. మండలంలోని ఎస్.గూడూరు గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడరాదన్నారు. ముందస్తుగా ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లను బైండోవర్ చేస్తున్నామన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హేమాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు వారికి సూచనలు చేసిన ఎస్ఐ



పెట్రోల్ పంపు నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్ఐ

**పుట్లూరు, మే 21 ప్రభాతవార్త**

మండలంలోని ఎస్.గూడూరు వద్ద వున్న పెట్రోల్ బంకును మంగళవారం ఎస్ఐ హేమాద్రి తహశీల్దార్ మల్లికార్జునస్వామితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పెట్రోల్ పంపు నిర్వాహకులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెట్రోల్ పంపుల్లో వాహనాలకు తప్పా క్యాన్లు, బాటిళ్లలో పెట్రోల్ పట్టరాదని సూచించారు. ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ఇందుకు పెట్రోల్ పంపుల నిర్వాహకులు సహకరించాలని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్బికేల్లో విత్తన రిజిస్ట్రేషన్



రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న దృశ్యం

**పుట్లూరు, మే 21 ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వేరుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సందర్భంగా మంగళవారం 10 మంది రైతులకు 28 బస్తాల వేరుశనగ విత్తనకాయల కోసం రిజిస్ట్రేషన్ చేసినట్లు వ్యవసాయధికారి కాత్యాయిని తెలిపారు. ఎవరైనా వేరుశనగ సాగు చేసే రైతులు తమ పరిధిలోని ఆర్బికేల్లో ముందుస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎఒ తెలిపారు.

## లీలావతి, అగాపే ఆశ్రమాల్లో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, మే 21 ప్రభాతవార్త**

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని అగాపే, లీలావతి వృద్ధాశ్రమాల్లో మంగళవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. దిద్దేకుంట రాజన్న 4వ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నివాసం వుంటున్న ఆయన భార్య దిద్దేకుంట మేరీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, పరిమి కృష్ణవేణి తలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఈటె జాను, ఈటె ఎజ్రా, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

## కేబుల్ వైరు చోరీ



బోరుకు వున్న కేబుల్ వైరు చోరీ చేసిన దృశ్యం

**పుట్లూరు, మే 21 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామంలోని రైతు వెంకటశివారెడ్డికి చెందిన రెండు మోటర్లకు వున్న విద్యుత్ కేబుల్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. మంగళవారం ఉదయం రైతు తన తోట వద్దకు వెళ్లి చూడగా రెండు మోటర్లకు వున్న కేబుల్ వైరును ఎవరో దొంగలించారని గమనించారు. వీటి విలువ దాదాపు 10 వేల రూపాయలు వుంటుందని బాధిత రైతు తెలిపారు.

## ఘనంగా జూనియర్ ఎన్టిఆర్ జన్మదిన వేడుకలు



ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న జూనియర్ ఎన్టిఆర్ అభిమానులు

**తనకల్లు, మే 21, ప్రభాతవార్త:**

సినీ నటుడు జూనియర్ ఎన్టియర్ జన్మదినం సందర్భంగా తనకల్లు మండల జూనియర్ ఎన్టిఆర్ ఫ్యాన్స్ అసోషియేషన్ అధ్యక్షులు వాల్మీకి వినోద్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేసి, తనకల్లు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జూనియర్ ఎన్టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## త్రాగునీరు కోసం గ్రామస్తుల అవస్థలు

- నిద్రమత్తులో పంచాయతీ, మండల స్థాయి అధికారులు



త్రాగునీరు కోసం అవస్థలు పడుతున్న ప్రజలు

**నంబులపూలకుంట, మే 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని టి.ఎన్‌పల్లి పంచాయతీ దిన్నెమీదపల్లిలోని ఆర్‌డిటి కాలనీలో త్రాగునీరు లేక దాదాపు వారం రోజుల నుండి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు త్రాగునీరు సమస్యను పంచాయతీకి, సంబంధిత అధికారులకు తెలిపినప్పటికి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తునా న్రరి గ్రామ ప్రజలు వాపోయారు. పంచాయతీలోని చోటా..మోటా..నాయకులు షోలు చేయడం, మాయమాటలు చెప్పడం కోసం ఉన్నారనీ, ఇలాంటి వారి వలన గ్రామంలో మంచి జరిగిందేమి లేదని, రాబోవు రోజుల్లో నాయకులకు తగిన బుద్ధి చెబుతామని ధ్వజమెత్తారు. త్రాగునీరు మోటార్ రిపేర్ సమస్యపై పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసు_ంటే ఏమి పట్టనట్టు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు నిద్రమత్తు వీడి గ్రామ ప్రజలు పడుతున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

## విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన ఏడిఏ



వ్యవసాయ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించిన ఏడిఏ సనావుల్లా

**నల్లచెరువు, మే 21, ప్రభాతవార్త:**



సబ్సిడి వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న ఏఓ భారతి

మండల పరిధిలోని ఎం అగ్రహారం పంచాయతీలోని చెవిటివారిపల్లిలో ఖరీఫ్ సీజన్‌లో పేద రైతులకు రాష్ట్రప్రభుత్వం సబ్సిడి ధరతో వేరుశనగ కాయల రిజిస్ట్రేషన్ ప్రక్రియను, నాణ్యతను మంగళశారం ఏడిఏ సనావుల్లా పరిశీలించడం జరిగింది. వ్యవసాయ అధికారి ఏఒ భారతి మండలంలోని ఆర్‌బికె బృందంతో నిర్వహించిన సమావేశంలో ఏడిఏ సనావుల్లా మాట్లాడుతూ వివిధ పంటల సాగు పద్దలపై ఆర్‌బికె సిబ్బందికి అవగాహన కల్పించారు. వేరుశనగ సాగు దశలో ఉన్నప్పుడు ఎకరానికి 200 కేజీల జిప్సం వాడాలని తెలియజేశారు. కెజి వేరుశనగ విత్తనాలకు 10 గ్రాముల టెక్నోదర్మ పిచికారి చేసిన శుద్ధి చేయాలని తెలిపారు. కలుపు మందులు వాడకం మరియు పురుగుల మందులు, ఎరువులు సమతలంగా ఉండాలని, మొక్కల నివారణకు మందులకు క్రిమికీటకాలకు నాశనం చేసు ఒదని సూచించారు. అనంతరం మొక్కజొన్న, వరి పంటలలో నూతన సాగు విధానాలను వ్యవసాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, విహెచ్ఏలు, విఎస్ఏలు, ఎంపిఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలని కూలీల ఆవేదన



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్

**అమడగూరు, మే 21 ప్రభాతవార్త**

మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ఉపాధి పనులు కల్పించాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరంలో 250 రోజుల పాటు ఉపాధి పనులు కల్పించి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా చూడాలని వారు ఉన్నతాధికారులను కోరారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళుతూ తమ పిల్లల చదువులను సర్వనాశనం చేసుకుంటున్నామని ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదన్నారు. కావునా తమకు స్థానింగానే ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలన్నారు. పని దినాలతో పాటు 350 రూపాయల చొప్పున బిల్లులు మంజూరు చేయాలని వారు అధికారులను కోరారు.

## తాగునీటి రిజర్వాయర్‌లలో నీటిని నిరంతరం పరీక్ష జరపాలి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప

**బళ్లారి, మే21, ప్రభాతవార్త**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగు నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల అతిసారా కేసులు ప్రబలే అవకాశం ఉన్నందున నియంత్రణకు ముందు జాగ్రత్తగా ఆయా గ్రామాల్లో తాగునీరు సేకరించి నిల్వ చేసే చెరువులు, రిజర్వాయర్‌లను, నీటి ట్యాంకులను నిరంతరంగా పరీక్ష జరిపిస్తుండాలని, తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడినట్లవుతుందని జిల్లా పంచాయతీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు సూచించారు. జెడ్ ్ర సభా భవనంలో జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వివిధశాఖల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ఆరోగ్య సంఘం సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నీటి వనరుల ప్రాంతాల్లో ఆయా గ్రామ పంచాయతీలతో పాటు స్థానిక సంస్థల సహకారంతో ఎప్పటికప్పుడు నియమానుసారం క్రమపద్ధతిలో క్లోరినేషన్ చేయించి నిరంతరంగా తాగునీటిని పరీక్ష చేయించి స్వచ్ఛత పరిచిన తర్వాతనే ప్రజలకు తాగునీటిని సరఫరా చేయాలని, వర్షాకాలంలో ముఖ్యంగా ప్రజలు తాగునీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత తాగేందుకు ఉపయోగించుకునేలా ప్రజలకు తెలియజెప్పాలని, ఈ దిశలో ఆరోగ్య శాఖ సిబ్బంది జాగృతి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీహెచ్ఓ డాక్టర్ వై.రమేష్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పలుచోట్ల జాతరలు, ఉత్సవాలు జరిగాయని, జిల్లా కలరా నియంత్రణ బృందం ఆయా చోట్ల సకాలంలో చేరుకుని తాగునీటి ట్యాంకుల వద్ద, రిజర్వాయర్ల వద్ద క్లోరినేషన్ చేయించి తదుపరి నీటిని స్వచ్ఛపరిచి ప్రజలకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. అలాగే అంటువ్యాధులు ప్రబలకుండా రోడ్ల పక్క బండ్లపై నడిపే హోటళ్లను తనిఖీ చేసి సార్వజనికులు తీసుకునే ఆహారాన్ని పరీక్ష జరిపినట్లు, స్వచ్ఛతలేని హోటళ్లను మూసి వేయించినట్లు, అయితే ఇప్పటివరకు అతిసారా కేసులు నమోదు కాలేదని సభకు తెలిపారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు



గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ

**అమడగూరు, మే 21 ప్రభాతవార్త**

మండలంలోని తుమ్మల, మలకవారిపల్లితాండ, ఎగువతాండ, దిగువతాండ, తదితర గ్రామాల్లో నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో జరిగిన సంఘటనల వల్ల ఎవరూ కూడా పెట్రోల్ బాటిళ్లను ఇళ్లలో నిల్వ వుంచుకోరాదన్నారు. పెట్రోల్, డీజిల్ లూజు అమ్మకాలు చేయరాదని సరిహద్దులో వున్న పెట్రోల్ బంకుల యజమానులకు నోటీసులు జారీ చేశారు. కర్ణాటక నుండి అక్రమంగా మద్యం సరఫరా చేసినా, విక్రయించినా అలాగే వాహనాలకు రికార్డులు, ఆర్‌సిలు, నేమ్‌ప్లేట్లు లేకపోయినా వాటిని స్టేషన్‌కు తరలించే విధంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ సమయంలో ఘటనలకు పాల్పడినా, చట్టాన్ని అతిక్రమించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బైండోవర్ చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు శాంతియుతంగా జీవించాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమడగూరు ఎస్ఐ మక్బూల్‌బాషా, ఒడిసి ఎస్ఐ వంశీకృష్ణ, నల్లమాడ ఎస్ఐ రమేష్‌బాబు, హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 8 గొర్రెలు మృతి



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

**అమరాపురం, మే 21 ప్రభాతవార్త**

మండలంలోని మద్దనకుంట గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన సంఘటనలో 8 గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరి సురేష్ తెలిపారు. బాధితుడు సురేష్ తెలిపిన వివరాల మేరకు మేతకు వెళ్లిన గొర్రెలను ఇంటి సమీపంలో వున్న మందలో వదిలినట్లు తెలిపారు. అర్ధరాత్రి భారీ వర్షం కురుస్తున్న సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా పెద్దగొర్రెలు, 3 చిన్నగొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు వాపోయాడు. మిగిలిన దాదాపు 40 గొర్రెలు మంద నుండి బయటకు వచ్చినట్లు తెల్లవారుజామున వెతికినట్లు ఆయన పేర్కొన్నారు. కుక్కల దాడిలో 8 గొర్రెలు మృతి చెందగా దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

## కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి ప్రత్యేక పారిశ్రామికనీతి రచనకు విశేష సమితి ఏర్పాటు




చేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థల సభలో ప్రసంగిస్తున్న యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి

**బళ్లారి, మే21, ప్రభాతవార్త**

వాణిజ్య, పారిశ్రామిక యూనిట్ల ఆస్తి పన్ను, ఏపీఎంసీ సెస్, కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి ప్రత్యేక పారిశ్రామికనీతి రచనకై ప్రభుత్వంతో చర్చ జరిపేందుకు ఏడు మందితో కూడిన విశేష సమితిని ఏర్పాటు చేస్తున్నట్లు కళ్యాణ కర్ణాటక చేంబర్ ఆఫ్ కర్ణాటక సంస్థల సభలో బళ్లారి జిల్లా చేంబర్స్ సంస్థ ఉపాధ్యక్షుడు యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి తెలిపారు. రాయచూరులో జరిగిన చేంబర్ సంస్థల ద్వితీయ వార్షికసభలో పాల్గొని మాట్లాడారు. సభలో రామచంద్రప్రభు, మస్కి నాగరాజ్, వెంకటరెడ్డి, అశోక్‌స్వామి, దీపక్‌గాలా, అశ్విన్‌కోతంబరిలు సమితి సభ్యులుగా తాను సభ్యుడిగా ఉంటానని యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి పేర్కొన్నారు. కళ్యాణ కర్ణాటక జిల్లా వాణిజ్య పారిశ్రామిక సంస్థల సభ ఆతిథ్యాన్ని బళ్లారి జిల్లా చేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ వహిస్తుందని చెప్పారు. సభలో బీదర్, కలబుర్గి, రాయచూరు, యాదగిరి, బళ్లారి, విజయనగర, కొప్పళ జిల్లాల చేంబర్ సంస్థల అధ్యక్షులు, సభ్యులతో పాటు రాయచూరు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ పదాధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు సేకరించండి

- వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి



విత్తన కాయలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

**కదిరి, మే 21 ప్రభాతవార్త**

ప్రభుత్వం రైతులకు సబ్సిడితో పంపిణీ చేసే విత్తన కాయలు నాణ్యమైనవి సేకరించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కదిరి మండలంలోని మార్కెట్‌యార్డులోని కార్తికేయ ఆగ్రోసీడ్స్, శివసాయి ఆగ్రోసీడ్స్ విత్తన ప్రాసెసింగ్ యూనిట్లలో విత్తన కాయలను ఆయన పరిశీలించారు. విత్తన కాయలతోపాటు 30 కేజీల బ్యాగు తూకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించ వచ్చన్నారు. రైతులు పండించే సబ్సిడి విత్తన కాయలు నాణ్యతగా ఉండాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 29 నుంచి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయడానికి తేదీలు ఖరారయ్యాయన్నారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలలో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని, ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, మొబైల్ ఫోన్లు కచ్చితంగా తీసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రైతు జభరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే విత్తన కాయలు అందజేయడం జజరుగుతుందన్నారు. అర ఎకరం ఉన్న రైతులకు 30 కెజిల బ్యాగు, 0.5-1 ఎకరా ఉన్న రైతుకు 30 కెజి బస్తాలు రెండు, ఒక ఎకరా పైన ఉన్న వారికి 3 బ్యాగులు అందజేయడం జరుగుతుందన్నారు. కె-6, టిసిజిఎస్-1694 విత్తన రకాలకు సంబంధించి 30 కెజిల బస్తా ఒక బ్యాగు పూర్తి ధర రూ.2850 ఉండగా అందులో సబ్సిడి 1140 పోగా రూ.1710 చెల్లించాలని కె-6, టిసిజిఎస్-1694 రకం విత్తనానికి సంబంధించి 60 కెజిలు రెండు బస్తాల పూర్తి ధర 5,700 ఉండగా సబ్సిడి 2,280 పోగా రూ.3420 రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కదిరి, లేపాక్షి, (కె-1812)రకం విత్తనానికి సంబంధించి 30 కెజిల ఒక బస్తా పూర్తి ధర రూ.2610 ఉండగా అందులో సబ్సిడి 1044 పోను రూ.1566 చెల్లించాలని, ఇదే రకం 60 కెజిల బ్యాగుల పూర్తి ధర 5220 ఉండగా సబ్సిడి 2088 పోగా రూ.3132 చెల్లించాలన్నారు. 90 కెజిల పూర్తి ధర రూ.7830 ఉండగా సబ్సిడి రూ.3132 పోగా 4698 రూపాయలు చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

## సిద్ధరామయ్య ప్రభుత్వంలో విద్యావ్యవస్థ అధోగతి

**బళ్లారి, మే21, ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎన్.రవికుమార్

రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థ అధోగతికి చేరుకుందని విధాన పరిషత్ స్పీకర్ ఎన్.రవికుమార్ ఆరోపించారు. తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన సీఎం సిద్ధరామయ్య మధు బంగారప్పను విద్యాశాఖ మంత్రిగా చేశారు. సదరు మంత్రికి కనీసం నీటుగా తల కటింగ్ చేసుకునే సంస్కృతిని కూడా అలవర్చుకోని వ్యక్తిని విద్యాశాఖ మంత్రిగా చేశారని, గత సంవత్సరం ఎస్ఎస్ఎల్సీ పరీక్షల్లో 83 శాతం ఫలితాలు వచ్చాయని, ఈసారి కేవలం 53 శాతం ఫలితాలు రావడం బట్టి చూస్తే సిద్ధరామయ్య సర్కారులో విద్యారంగం పరిస్థితి ఎలా ఉన్నదో తేటతెల్లమవుతున్నదన్నారు. ఈ స్థాయిలో ఫలితాలు తగ్గిపోవడానికి కారణం విద్యావ్యవస్థ పట్ల శ్రద్ధ లేకపోవడమేనని తెలిపారు. ఫలితాల శాతం తగ్గడంతో 20 శాతం గ్రేస్ మార్కులు కలిపి ఫలితాల శాతాన్ని 71కి పెంచారని ఆరోపించారు. దీనికి సిద్ధరామయ్య సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందన్నారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి న్యాయం చేస్తామని కాంగ్రెస్ వారు చెబుతున్నారు. అయితే ఈ ప్రాంతంలో 17,796 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. టీచర్ల బదిలీలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని, ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వం మనుగడకు కష్టమని, ప్రజలే దీనికి సమాధానం చెబుతారన్నారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి అమరనాథ్‌పాటిల్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు అనిల్‌నాయుడు పాల్గొన్నారు.

## 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించండి

**నల్లచెరువు, మే 21, ప్రభాతవార్త:**

10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ స్కూల్, హెచ్ఎం విజయలక్ష్మి మంగళవారం ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు రాసేందుకు ఫీజు కట్టడానికి ఈ నెల 23వ తేది వరకు చివరి అవకాశం కలదని, ఈ అవకాశాన్ని విధ్యార్థులు సద్వినియోగం చేసుకొని 24వ తేది పరీక్షలు రాసేందుకు హాజరుకావాలని తెలిపారు.

## నేటి నుండి పేలుబండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు




**అమరాపురం, మే 21 ప్రభాతవార్త**

భక్తులు కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడుగా కొండపై రెండు పెద్ద గుండురాళ్ల కింద కొలువైన పేలుబండ శ్రీరంగనాథస్వామి ఈ ప్రాంతంలో పేరుగాంచారు. మండలంలోని పేలుబండ గ్రామంలోని కొండపై వెలసిన పేలుబండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి 26వతేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శివరం శ్రీనాథ్ బట్టలు తెలిపారు. శ్రీమహావిష్ణువు పేలుబండ కొండపైన శ్రీరంగనాథస్వామి అవతారంలో వెలసినట్లు ఈ ప్రాంత ప్రజల నానుడి. పురాతన చరిత్ర కలిగిన ఈ దేవాలయం నిర్మాణాన్ని రత్నగిరి సంస్థానాదీశుల కాలంలో నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. హేమావతి సామ్రాజ్యంలో సామంత రాజులు రత్నగిరి రాజుల పరిపాలనలో గోవుల రక్షణతో పాటు మేత కోసం ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. దీన్ని పేయ్యలబండగా నామాంకితం చేయగా రానురాను పేలుబండగా ప్రసిద్ధిగాంచినట్లు పూర్వీకులు తెలియచేస్తున్నారు. గోవుల మందలోని ఒక గోవు ప్రతినిత్యం కొండపై వున్న పుట్టపైన వెళ్లి నిలబడి పాలు ఇచ్చేదని దీన్ని గోవులు మేపే కాపర్లు రత్నగిరి రాజులకు సమాచారం అందించగా పుట్టను తవ్వి చూడగా శ్రీరంగనాథస్వామి కొలువై వున్న విగ్రహాన్ని చూసి దీన్ని ప్రతిష్ఠాపన చేసినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇలాంటి మహిమాన్వితుడి దర్శనానికి ప్రతినిత్యం ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు విచ్చేస్తుంటారు. ఈ నెల 23వతేదీన పౌర్ణమి శుక్రవారం స్వామివారి బ్రహ్మోత్సవాలను గ్రామ ప్రజలు, అర్చకుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తారు.



శ్రీరంగనాథస్వామి మూలవిగ్రహం

బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం విచ్చేసిన భక్తులకు సిరా పట్టణంలోని చంద్ర రైస్‌మిల్ యజమానులు కృష్ణయ్య సోదరుల చేత పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మ రథోత్సవం సందర్భంగా పేలుబండ వార్డు మెంబర్ కె.మల్లికార్జున, వెంకటేష్, రమేష్, మంజునాథ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో అనేక మంది ప్రజాప్రతినిధులుగా ఎంపికైన కూడా ఏ ఒక్కరూ కూడా ఇప్పటి వరకు శ్రీరంగనాథస్వామి దర్శనానికి కొండపైకి వచ్చినటువంటి దాఖలాలు లేవని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.

**అభివృద్ధికి నోచుకోని దేవాలయం :**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో పేలుబండ శ్రీరంగనాథస్వామి దేవాలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. అభివృద్ధికి అమడదూరంలో పేలుబండ శ్రీరంగనాథస్వామి దేవాలయం వున్నంది. పురాతన చరిత్ర కలిగినటువంటి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి ఇటు పాలకలు గాని అటు దేవాదాయశాఖ గాని, పురావస్తుశాఖ గాని కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి. రాజుల కాలంలో నిర్మించిన దేవాలయం నేటికి బీటలు వారి శిథిలావస్థకు చేరుకున్న కూడా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు గాని ప్రసిద్ధిగాంచిన దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు రాకపోవడం పట్ల ఈ ప్రాంత భక్తులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

04ATP21_04ATP21.qxd 21-05-2024 PM 10:24 Page 1



# కల్లు వ్యాపారులు.. ఆడిందే ఆట పాడిందే పాట

## - మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు.. ప్రమాదంలో పేదల ప్రాణాలు
## - ప్రతి గ్రామంలో లైసెన్స్ లేని కల్లు దుకాణాల నిర్వహణ

మడకశిర టౌన్, మే 21 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ ప్రతి గ్రామాల్లో పొద్దునే చాయ్ తాగినట్టుగా చాలా మంది కల్లు తాగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ కల్లు విక్రయిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొంత మంది వ్యాపారులు, కార్మికులు, కూలీల కడుపులు కొడుతూ అడ్డంగా సంపాదిస్తున్నారు. వింత మత్తును అలవాటు చేసి వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. ఒల్లు గుల్ల చేసి ఆసుపత్రుల చుట్టూ తిప్పిస్తున్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండదండలతో కేసుల నుంచి తప్పించుకొని దర్జాగా తిరుగుతున్నారు. ఇంత జరుగుతున్నా ఏ నాయకుడు పట్టించుకోడు. ఏ అధికారి తనిఖీలు నిర్వహించాడు. కల్తీ కల్లు తాగి పిచ్చి పట్టేనట్టుగా ప్రవర్తిస్తూ దాదాపు అనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించిన నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కల్తీ కల్లు జోరుగా నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కల్లు ప్రాంతాలు..!** నియోజకవర్గంలోని గుడిబండ మండలం జమ్మలబండ, మోరుబాగల్, మద్దనకుంట, అగళి మండలం బ్యాడిగెర, మడకశిర మండలంలో గౌడనహళ్లి, చౌటిపల్లి, చీపులేటి, చందకచర్ల తదితర మండలాల్లో ఉన్న గ్రామాలతోపాటు పట్టణంలో కూడా కల్తీ కల్లు జోరుగా కొనసాగుతుంది. కొన్ని గ్రామాల్లో ఇతర గ్రామాల నుంచి సరఫరా చేస్తారు. దీంతో నియోజకవర్గంలో కొన్ని ప్రాంతం అంతటా కల్తీకల్లు వ్యాపారానికి మంచి డిమాండ్ ఉంది.

**వచ్చేది కొంత.. తయారయ్యేది కొండంత :** వ్యాపారులు మత్తు కోసం ఇందులో రకరకాల రసాయనాలు కలుపుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. 10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు, మత్తు కోసం ఆల్ప్రోజోలం, డైజోఫాం, క్లోరో హైడ్ తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలుపుతున్నారు. 5 శాతం మేర మాత్రమే స్వచ్ఛమైన కల్లు విక్రయిస్తున్నారు. మిగిలిన 95 శాతం కల్తీనే. అంతేకాకుండా అమ్మోనియం మిశ్రమ రసాయనాలు, సోడాయాష్, కుంకుడుకాయ రసం వాడుతున్నారు. దీనివల్ల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కళ్లు పోవడం, మెదడు సరిగ్గా పని చేయకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మూత్ర పిండాల వ్యాధులు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు ప్రాంతాలు సైతం పోతున్న ఘటనలు సంభవిస్తు న్నాయి.

**నిబంధనలకు విరుద్ధంగా లైసెన్స్..**



కల్లు దుకాణంలో డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన కల్లు

ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం కల్లుగీత కార్మికులకు లైసెన్స్ ఇవ్వాలి. అయితే కొంత మంది పలుకుబడిని ఉపయోగించే లైసెన్స్ తీసుకొని ఇతర వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. దీతో ఆ వ్యాపారులు ఇష్టాను సారంగా వ్యవ హరిస్తున్నారు. ఓ కల్లు దుకాణం లైసెన్స్ దారులందరూ కలిసి ఏర్పాటు చేసుకుంటారు. వారు ఈత చెట్ల ద్వారా తెచ్చే స్వచ్ఛమైన కల్లును విక్రయించాలి. కానీ వీరంతా ఓ గుత్తేదారుని ఎన్నుకొని, అతని వద్ద ఇంతో అంతా ఆ వ్యాపారికి మద్యం ప్రియులకు అవసరమైన కల్లు లేకపోవడంతో కల్తీకి అలవాటు చేస్తున్నారు. ఓ పంచాయితీకి లైసెన్స్ తీసుకొని నాలుగైదు కల్లుదుకాణాలు నిర్వహిస్తున్నారు. కానీ.. ఒక్క దుకాణ్యానికి మాత్రమే ఫీజులు చెల్లిస్తారు.

**కిక్కుకోసం మత్తు పదార్థాలు :** కొందరు నిషేధిత డైజో ఫామ్, ఆల్ఫాజోలం, క్లోరో హైడ్రెడ్ తదితర వంటి మత్తు పదార్థాలు కలుపుతూ ప్రజలకు కిక్కు పెంచి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరోజు తాగకపోయినా వారు పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తుంటారు. గతంలో ఇలాంటి సంఘటనలు కూడా చోటు చేసుకుంది.

**మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ..** మడకశిర నియోజకవర్గంలో కల్తీకల్లు ఏరులైపారుతోంది. పట్టించుకునే నాథుడే లేకపోవడంతో గుప్పుమంటోంది. విచ్చల విడిగా కల్లు దుకాణాలు పెరిగిపోవడంతో జనం మత్తులో మునిగితేలుతున్నారు. ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే కల్తీకల్లు ప్రాణాలు తీస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కల్లును కల్తీ చేసి యదేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నా అబ్బే అదేం లేదంటున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు, కల్తీ కల్లు సేవించి ఎంతో మంది అనారోగ్యానికి గురై మరణించినా పట్టించుకోవడం లేదు. మరోవైపు రాజకీయ పలుకుబడితో అధికారులు వారి జోలికి వెళ్లడం లేదు. దీంతో కల్తీ కల్లు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా గ్రామాల్లో కల్తీ కల్లు అమ్మకాలపై నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించండి

## - అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్ విజ్ఞప్తి

అనంతపురం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో అనంతపురంలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతోపాటు సమస్యాత్మక ప్రాంతాలలో కొనసాగిన కవాతు, ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్దంగా పరిష్కరిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ముగిశాయి.. త్వరలోనే కౌంటింగ్ ప్రక్రియ జరగ నుంది. ఈ నేపథ్యంలో ఎవరూ గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీసులతో సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ నుంచి ప్రారంభమై సుభాష్‌రోడ్డు, సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ సర్కిల్, బసవన్న కట్ట, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండ్, తిలక్‌రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఆర్ట్స్ కళాశాల వరకు ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించారు. ఇందులో అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్, నగర సిఐలు రెడ్డప్ప, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, నగర పోలీసు స్టిబంది, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు పాల్గొన్నారు.





అనంతపురం నగరంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

# సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో కార్డెన్ ఆపరేషన్లు

## - రౌడీ షీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితుల ఇళ్లల్లో విస్తత తనిఖీలు

అనంతపురం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా మంగళవారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. సిఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లు, కర్ణాటక మద్యం, నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో, పశువుల పాకలు, గడ్డివాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ, ఆ తర్వాత కూడి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.



గ్రామాల్లో మాట్లాడుతున్న పోలీసులు

# ముగిసిన సిబిఎస్ఈ టీచర్ల శిక్షణ - హాజరు కాని 13 మంది టీచర్లపై చర్యలు

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

నగర శివారు రాప్తాడు మోడల్ స్కూల్‌లో సిబిఎస్ఈ బోధనపై టీచర్లకు జరుగుతున్న రెండో విడత శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా కెజిబివిల స్టేట్ సెక్రెటరీ మధుసూధన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సిబిఎస్ఈ బోధనను ప్రవేశపెట్టామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలో సిబిఎస్ఈ బోధనను అమలు చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎస్‌సి ఆర్‌టి ద్వారా పుస్తకాలను అంజదేస్తావన్నారు. బోధనకు సంబంధించిన మాడ్యూల్స్‌ను ఇది వరకే టీచర్లకు అందజేశామన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సిబిఎస్ఈ పాఠశాలల టీచర్లకు రెండు విడతల్లో బోధనపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణలో శిక్షకులు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధన చేయాలన్నారు. సిబిఎస్ఈ స్కూల్స్ సంఖ్య పెరగడం వలన ప్రాంతీయ కార్యాలయాన్ని విజయ వాడలో ఏర్పాటు చేశారన్నారు. టీచర్లు బాగా పని చేసి విద్యాశాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన టీచర్లకు బోజనం వడ్డించారు. శిక్షణ కేంద్రంలో అన్ని వసతులు బాగా ఏర్పాటు చేయడం వలన కోర్సు డైరెక్టర్ శ్రీనివాసరావును అభినందించారు. రెండు విడతల శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని దాదాపు 13 మంది టీచర్లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో డిఇఓ బి.వరలక్ష్మి, రాష్ట్ర పరిశీలకులు నాగమాధవి, జిసిడిఓ మహేశ్వరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజాదేవి, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

**కెజిబివిల స్టేట్ సెక్రెటరీకి ఘన స్వాగతం :** సిబిఎస్ఈ టీచర్ల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా మంగళవారం అనంతపురంకు వచ్చిన కెజిబివిల స్టేట్ సెక్రెటరీ మధుసూదన్ రావుకు డిఇఓ బి.వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్‌రావు, అనంతపురం డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు, పెద్దవడుగూరు ఎంఈఓ-2 గురుప్రసాద్, పెద్దపప్పూరు ఎంఈఓ-2 ఓబుళ పతి, కలిసి వేరువేరుగా పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన తిరిగి సాయంత్రం 6:50 గంటలకు రైలులో విజయవాడకు బయల్దేరి వెళ్లారు.



మాట్లాడుతున్న కెజిబివి స్టేట్ సెక్రెటరీ మధుసూధన్‌రావు



స్వాగతం పలుకుతున్న డివైఈఓ శ్రీనివాసరావు, ఎంఈఓలు గురు ప్రసాద్, ఓబుళపతి

# అత్యంత వైభవంగా జరిగిన మడుగుతేరు

## - భక్తులతో పోటెత్తిన ధర్మవరం - రథోత్సవ వేడుకలకు నేతలు హాజరు

ధర్మవరం రూరల్, మే 21 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలోగల శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 15వ తేది నుంచి 25వ తేది వరకు ఆలయ ఈఓ వెంకటేశులు రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, అర్చ కులు కోనేరాచార్యులు మకరంద బాబు, భాను ప్రకాష్ చక్రధర్, భక్తాదులు, ఉభయ దాతల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇం దులో భాగంగా ఏడవరోజు ఉదయం మడుగుతేరు (రథోత్సవం) పురస్కరించుకుని ఆలయంలో అర్చకులు, బ్రాహ్మణ పురోహితులు నడుమ వేద మంత్రాలు మంగళవాయిద్యాల నడుమ మూల విరాట్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గజవాహనముపై ఆశీనులు చేసి పట్టణ పురవీధుల ద్వారా తేరు బజారుకు చేరుకొని, రథోత్సవంపైకి ఆశీనులు చేశారు. మడుగుతేరుకు బండ్లపల్లి వంశస్తులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అదే విధంగా సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మరథోత్సవములు భక్తాదుల నడుమ అర్చకులు నిర్వ హించారు.

ఉభయ దాతలుగా పెనుచూ రు అశ్వత్తనారాయణ అండ్ సన్స్ వారు రంగప్ప, సాయిగంగ, కృష్ణమూర్తి, డాక్టర్ సుమంత్, రమేష్, కార్తికే య, బలరాం, రవితేజ, ఉభయ దాతలుగా వ్యవహరించారు. అనంతరం రాత్రి 7 గంటలకు దూలో ఉత్సవం (గజవా హనం) నిర్వహించి పట్టణ పుర వీధులలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా కలవల పెద్దనారాయణ శెట్టి అండ్ సన్స్, రామసుబ్బయ్య అండ్ సన్స్, కలవల గోపాలశెట్టి అండ్ సన్స్, కెవిచలపతి అండ్ సన్స్, ముకుంద అండ్ సన్స్, దివాకర్ అండ్ సన్స్, ప్రకాష్ అండ్ సన్స్ వారు వ్యవహరించారు. చెన్నకేశవుడి గోవింద నామస్మరణతో ధర్మవరం పులకిం చింది. రథోత్సవం కమనీయంగా సాగింది. రథోత్సవాన్ని తిలకించడానికి ఇతర జిల్లాల నుంచి కూడా భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ రథోత్సవ కార్యక్రమం ఆయన ఈఓ శెంకటేశులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మ ణ్యం, సభ్యులు, ఉభయ దాతలు, భక్తాదులు, అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేదమ ంత్రాలు మంగళశాయిద్యాలు నడుమ జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి, దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఈఓ వెంకటేశ్వర్లు తదిత రులు ఈ ఉత్సవానికి హాజరై రథాన్ని లాగి ప్రారంభి ంచారు. పట్టణ ప్రము ఖులు ఎమ్మెల్యేతోపాటు పూజలు నిర్వహించారు. ఈ రథోత్సవములో వేలాది మంది భక్తాదులు పాల్గొని రథము వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, పట్టణ ప్రముఖులు తమదైన శైలిలో భక్తాదులకు మజ్జిగ, పానకము, చల్లటినీళ్లు, చిత్రాన్నము, పాయాసము వంటి వాటిని భక్తులకు పంపిణీ చేశారు. డిఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సిఐలు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన సిఐలు ఎస్సైలు, రాష్ట్ర, కేంద్ర పోలీస్ బలగాలు పాల్గొని తమ భక్తిభావాన్ని చాటుకున్నారు.



మడుగు తేరు



మడుగు తేరు ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మడుగు తేరులో పాల్గొన్న భక్తాదులు

# సక్రమంగా విధులకు హాజరు కాని విఆర్ఓలు

కూడేరు, మే 21 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలైన తిమ్మాపురం, ఉదిరిపికొండ, గొట్కూరు, మరుట్ల, కమ్మూరు, చోళసముద్రం గ్రామ పంచాయితీలోని రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయం చుట్టూ రో జుల తరబడి ఆయా గ్రామాల ప్రజలు పంట రెన్యూవల్ చేయడం కోసం సమస్యలున్న 1బి అడంగల్ కోసం గత కొన్ని రోజులుగా రైతులు కాళ్లు అరిగేలా తిరుగుతు న్నారు. కొన్ని పంచాయితీల్లో రీసెర్వేకారణంగా అడంగల్ రాకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటు రెన్యూవల్ చేసుకోలేక అటు తమ పనులు జరగకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కూడేరు తహశీల్దారు కార్యాలయంలో గొట్కూరు, జల్లిపల్లి గ్రామాల రైతులు సంతకాల కోసం విఆర్‌ఓల కోసం గంటల తరబడి వేచిచేయాల్సి వస్తుందని విలేకరులతో వాపోయారు. అంతేకాకుండా విద్యార్థులు కాలేజీ అడ్మిషన్స్ కానీ స్కూల్ అడ్మిషన్స్ కోసం కానీ కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం సమయం దగ్గర పడుతున్న కొద్దీ అప్లై చేసుకున్నా విఆర్‌ఓల సంతకాల కోసం నిరీక్షించడం జరుగుతోందని సమాచారం. విఆర్‌ఓలు సైతం డ్యూటీ లెక్క చేయకుండా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తహశీల్దారు కార్యాలయానికి వస్తే వారిపై అధికారులు ఏమి చేస్తున్నారని సమయపాలన పాటించాల్సిన అవసరం లేదా అంటూ స్థానిక గ్రామ ప్రజలు నిట్టూరుస్తున్నారు. గత నాలుగు నెలలుగా ఎలక్షన్ డ్యూటీ అంటూ ఇప్పుడు ఏమి చేయ దానికి వీలు లేదన్న వారు ఎలక్షన్ డ్యూటీ కంప్లీట్ అయినా విఆర్‌ఓలు డ్యూటీకి సరిగ్గ రావడం లేదని ఇప్పటికైనా తహశీల్దార్ చొరవ తీసు కొని సమస్యలను సాల్వ్ చేయా ల్సిందిగా స్థానిక మండల రైతులు కోరుతున్నారు.



తహశీల్దారు కార్యాలయం

# విత్తనాల నాణ్యతలో రాజీ పడవద్దు

## - గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం



విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

శింగనమల, మే 21 ప్రభాతవార్త

విత్తనాల నాణ్యతలో రాజీ పడవద్దని గుత్తి సహాయ వ్యవ సాయ సంచాల కులు వెంకట రాముడు వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. మంగ ళవారం ఆయన ఆకులేడు, రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

అప్పుడే వచ్చిన వేరుశనగ విత్తనకాయలను పరిశీలించి నాణ్యమైనవి కావని లోడును వెనక్కు పంపడం జరిగింది. కల్లుమడి గ్రామంలో కూడా నాణ్యత లేకపోవడం వల్ల ఒక లోడ్‌ను వెనక్కి పంపినట్లు ఆయన తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు వేరుశనగ విత్తన కాయలకు 987 మంది రైతులు 855 క్విం టాళ్ల రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 23వ తేది వరకు రిజిస్ట్రేషన్ జరుగుతుందని, 24వ తేది నుంచి విత్తన పంపిణీ జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని లోలూరు శ్రీసాయి సీడ్స్ ఎంటర్ ప్రైజస్ ప్రాసెసింగ్ సెంటర్‌ను ఆయన మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తన నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు

అనంతపురం, మే 21 ప్రభాతవార్త ప్రతినిధి

జాతీయ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, అనంత పురం పార్లమెంట్ అభ్యర్థి మల్లికా ర్జున అధ్యక్షతన దివంగత నేత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విగ్రహ్యానికి పూల మాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపు గాజుల వాసు, గార్లదిన్నె ఓబిరెడ్డి, వడ్ల ఆంజినేయులు, బషీర్, సాకే ప్రకాష్, అబ్బాస్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్‌రెడ్డి, ఎన్ఎస్ఐ నాయకులు మల్లికార్జున తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

# పుస్తకావిష్కరణ సభ

అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో

స్పందన అనంత కవుల వేదిక తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ సంయుక్త సహకారంతో మనలో మనం..మహిళా వాక్ స్థలి (వాట్సాప్) సమూహ ప్రత్యక్ష వేదికపై 23వ తేది గురువారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో గండ్లూరి పంకజమ్మ వరద హస్తం పుస్తకావిష్కరణ సభ జరగనుంది. వి.చంద్రశేఖర శాస్త్రి అధ్యక్షత వహించే ఈ సభలో తూమచెర్ల రాజారామ్ ఆత్మీయ అతిథిగా, డా.కోడూరు విష్ణునందన్ విశిష్ట అతిథజగా పాల్గొంటారు. గాజు కళ్ల రచయిత్రి జి.నిర్మలారాణి వరద హస్తం పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. జి.యమునారాణి, జి.పేరిందేవి వరద హస్తం క థల సంపుటిని సమీక్ష చేస్తారు. ఈ వరద హస్తం పుస్తకావిష్కరణ సభకు సాహిత్యాభిమానులందరూ తప్పక హాజరు కావాలని స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు టివి.రెడ్డి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పౌష్టికాహారం ఆరోగ్యానికి మహాబాగ్యం - ఐసిడిఎస్ పిడి శ్రీదేవి

పామిడి, మే 21 ప్రభాతవార్త

పౌష్టికాహారం ఆరోగ్యానికి మహాభాగ్యం అని పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని ఐసిడిఎస్ పిడి శ్రీదేవి పేర్కొన్నారు. యూనెస్ఎఫ్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ అదేశాల మేరకు స్థానిక కేజీబీవీ పాఠశాల నందు మంగళవారం రుతుక్రమం సమయంలో ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ పిడి శ్రీదేవి మాట్లాడుతూ చదువు ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు ఆధారమని అందువల్ల మీరంగా క్రమశిక్షణతో కూడిన విద్య నభ్యశిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తప్పకుండా 'ఆడపిల్లను చదివించి ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' బాల్య వివాహాలను నిర్మూలిద్దాం.. ఆడపిల్లకు బంగారు భవి ష్యత్తునిద్దామని అని తెలియజేశారు. ఆడపిల్లలు నెలసరి సమయంలో శక్తినిచ్చే అన్ని ఆహార పదార్థాలను తీసుకోవాలంటూ ఆకుకూరలు, కూరగాయలు, మాం సాహారం, పండ్లు, పాలు, పెరుగు వంటి పదార్థాలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. నీటిని అధికంగా సేవించాలని తద్వార కడుపు నొప్పి ఉబ్బరం తగ్గుతాయని కనీసం రోజుకు ఒక సారైనా స్నానం చేయాలని శుభ్రమైన దుస్తులను శానిటరీ ప్యాడ్స్‌ను ధరిస్తూ వాటిని క్రమం తప్పకుండా మార్చాలని సూచించారు. శానటరీ ప్యాడ్స్ కొనుగోలు చేయటంలో సిగ్గు పడాల్సిన అవసరం లేదని వాటి వాడకం కారణంగా సౌకర్యంగా సురక్షితంగా ఉంటారని తెలియజేస్తూ యోగా, నడక వంటి వ్యాయామాలు చేయటం ద్వార చురుగ్గా ఆరో గ్యవంతంగా ఉంటారని తినే ఆహారాన్ని బట్టి రుతుక్రమం ఉండ దన్నారు. ఈకా ర్యక్రమంలో గుత్తి సిడిపిఓ డిల్లేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం డిసిపిఓ మంజూనాథ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి, సోషల్ వర్కర్ వసంత, కేజీబీవీ పాఠశాల ఇన్‌చార్జ్ రుద్రాక్షి, కరుగుంట కేజీబీవీ ఇన్‌చార్జ్ అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




అవగాహణ కల్పిస్తున్న ఐసిడిఎస్ పిడి శ్రీదేవి.

# చిన్న జలాలపురం ఘటనకు ఆర్థిక లావాదేవీలే కారణం

## - శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్

శింగనమల, మే 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో మంగళ వారం జరిగిన చిన్నపాటి వివాదా నికి కారణం ఆర్థిక లావాదే వీలే నని శింగనమల సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్ తెలిపా రు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సి పికి చెం దిన బొమ్మనశ్రీరా మిరెడ్డి, పట్నం నగేష్ ఇరువురు గత 20 రోజుల వరకు వైఎస్ఆర్‌సిపిలో ఉండేవారని, అయితే తీరా ఎన్నికల సమయంలో పట్నం నగేష్ తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారు. అయితే గత కొన్ని రోజుల క్రితం నుంచి వారిద్దరు కలిసి పని చేసిన పనులకు సంబం ధించిన ఆర్థిక వ్యవ హారాల్లో మనస్పర్థాలు వచ్చి బొమ్మన శ్రీరామిరెడ్డికి ఆరు లక్షలు ఇవ్వాలని ఈ రోజు చిన్న జలాల పురం గ్రామం వెంట వెళ్తూ పట్నం నగేష్ ఇంటికి వెళ్లి డబ్బును అడగడం జరిగిందని, ఈ విషయంపై వివాదం జరిగింద న్నారు. చీనీ చెట్లు నరికివేత విషయం పాత విషయమని, ఈ సంఘటనకు దానికి ఎటువంటి సంబంధం లేదని, ఇరు వర్గాలను బైండోవర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్

# 7వ రోజు సమ్మర్ క్యాంపు కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో మంగళవారం ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమంలో 7వ రోజు పలు కార్యక్రమాలను నిర్వహి ంచినట్లు కార్యదర్శి పి.రమా, సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహ్మద్, కావేరి, ముత్యాలమ్మ, ఉజ్జిస్వామి తెలిపారు. ఉదయం నుంచి 8:30 గంటల వరకు యోగ, 8:30 నుంచి 9:00 వరకు డ్రాయింగ్, 9 నుంచి 10 వరకు కథలు,పద్యాలు చెప్పడం, 10 నుంచి 10:10 వరకు విరామం, 10:10 నుం చి 11:00 పుస్తక పఠనం, 11:00 నుంచి 11:30 డ్యాన్స్ రమేష్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 63 మంది విద్యార్థులు హాజరయ్యారు. సమ్మర్ క్యాంపులో రిసోర్స్‌పర్సన్స్ ఎం.వెంకటేషప్ప అనిల్, రమేష్, మహేష్, అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

# .స్ట్రాంగ్ రూముల వద్ద మరింత భద్రత పె ంచాలి

## - అనుక్షణం అక్కడ నిఘా ఉండాలి - అధికారులను కోరిన అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్
## - టిడిపి నాయకులతో కలిసి స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను పరిశీలించిన దగ్గుపాటి

అనంతపురం అర్బన్, మే 21 ప్రభాతవార్త

ఈవిఎంలు ఉంచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత మరింత పెంచాలని అనంతపురం టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అధికా రులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం టిడిపి నాయకులతో కలిసి ఆయన స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు భద్రతను పరిశీలించారు. అనంత పురం జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు వెళ్లి అక్కడ సిసి కెమెరాలు పరిశీలించారు. మొత్తం అన్ని అంశాలను అడిగి దగ్గుపాటి తెలుసుకున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నత భద్రత కన్నా ఇంకా ఎక్కువగా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వైసీపీ అసాంఘీక శక్తులు చేస్తున్న అరాచక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ భద్రత పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొండ వీటి సుధాకర్ నాయుడు, గాజుల ఆదెన్న, జయరాం నాయుడు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న దగ్గుపాటి ప్రసాద్

# చోళసముద్రం గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

కూడేరు, మే 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని చోళసముద్రం రైతు భరోసా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి, శైలజా కుమా రి ఎడిఎ, ఎఫ్‌టిసి ఆధ్వర్యంలో గ్రామ రైతులకు ఖరీఫ్ 2024 సీజన్‌లో పండించే ప్రధాన పంటలైన వేరుశనగ, ఆముదం, కంది పంటలలో శాస్త్రీయ, మేలైన యాజ మాన్య పద్ధతుల గురించి అనగా మేలైన విత్తన ఎంపిక, విత్తన శుద్ధి సమగ్ర ఎరువుల, సస్యరక్షణ మొదలైన విషయాలను రైతుకలు తెలియజేశారు. తరు వాత రైతు భరోసా కేంద్రంలో జరిగే ఖరీఫ్ 2024 రాయితీ వేరుశనగ రిజిస్ట్రేషన్ గురించి గ్రామ రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ విజయ్‌కుమార్, ఎఈఓలు శైలజ, ప్రసాద్, విహెచ్ఎ గంగాద్రి, గ్రామ రైతులు పాల్గొన్నారు.